మెరుగైన సేవలందించాలి



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

మల్కాజిగిరి: ప్రజలకు మెరుగైన సేవలందించినప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఆదివారం నేరేడ్‌మెట్‌లోని రెడ్డి కాంప్లెక్స్‌లో ఎ1 కేర్ ఆస్పత్రిని ఆయన ప్రారంభించారు. మైనంపల్లి మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూడాల్సిన బాధ్యత ఆస్పత్రి యాజమాన్యం పై ఉందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, నిర్వాహకులు డాక్టర్ అశోక్ పాల్గొన్నారు.

బోనమెత్తిన చర్లపల్లి



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి..

కుషాయిగూడ: చర్లపల్లి వాసులు దుర్గమాత బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. చిన్న చర్లపల్లి, పెద్ద చర్లపల్లికి మహిళలంతా బోనమెత్తి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పునకాలతో హోరెత్తించారు. ఈ ఉత్సవాలలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పాలుపంచుకొని పూజలు చేశారు.

హెచ్‌బీకాలనీ ఫేజ్-2లో పర్యటించిన కార్పొరేటర్



డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్..

కుషాయిగూడ: మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్, హెచ్‌బీకాలనీ ఫేజ్-2లో ఆదివారం కార్పొరేటర్ ప్రభుదాస్ పర్యటించారు. స్థానికులు, కాలనీ సంక్షేమసంఘాల ప్రతినిధులతో మాట్లాడారు. కాలనీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సంక్షేమసంఘం ప్రతినిధులు వెంకటచారి, చంద్రమోహన్, జగదీశ్వర్, భువనచంద్ర, సాంబశివరావు, నరేందర్‌రెడ్డి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్ కాలనీ అధ్యక్షుడిగా అంజయ్యయాదవ్



బోడుప్పల్: మారుతీనగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా బండ అంజయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మారుతీనగర్ కాలనీ కమిటీ హాల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన కాలనీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈమేరకు ఈకమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కె. శ్రీనివాస్‌రావు, నరహరి, ప్రధాన కార్యదర్శి గా నర్సిరెడ్డి, కోశాధికారిగా ఉపేందర్, సంయుక్త కార్యదర్శిగా రజనీకాంత్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా అంజయ్యయాదవ్ మాట్లాడుతూ కాలనీ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చిత్తశుద్ధితో పని చేస్తానని, రాగద్వేషాలకు అతీతంగా అందరిని కలుపుకుని కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



ఉప్పల్: ఉప్పల్ మిని శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నర్తకేళి ఆర్ట్స్ అకాడమి వంగిపూరం నవ్య భారతి శిష్య బృందం నిర్వహించిన కూచిపూడి నృత్యోత్సవం ఆకట్టుకుంది. ఊతుకాడు వెంకట సుబ్బా అయెర్ రామదాసు కీర్తనం, గీతం, కొలువైతివా రంగసాయి, నోటు స్వరం, స్వరపల్లవి తదితర ప్రదర్శనలను లాస్య, అఖిల. హరిచందన, వాసవి, రితిక,కావ్య, అభిజ్ఞ, శాన్వి తదితరులు ప్రదర్శించి మెప్పించారు. అనంతరం కళాకారులను సంగీత నాటక అకాడమీ అవార్డీ డా. రాదేశ్యామ్ ముఖ్య అతిథులుగా హాజరై కళాకారులను సత్కరించారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం



అలంకరణలో అమ్మవారు

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్ బాగ్ అనంతసరస్వతీ నగర్‌లోని జ్ఞానసరస్వతీ అమ్మవారి దేవాలయంలో ఆదివారం మూలా నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మూల విరాట్‌కు అభిషేకం, అలంకరణ, అర్చనాది పూజా కార్యక్రమాలతో పాటు చండీహోమం నిర్వహించామని ఈవో రవీందర్‌రెడ్డి, అర్చకులు రాజశేఖర్‌శర్మ,గురురాజాలు తెలిపారు.



చండీహోమం సందర్భంగా పూర్ణాహుతి

నిబంధనల్లో మార్పు..

పురపాలికల ఆస్తి పన్ను వసూళ్లలో ఇక నూతన నిబంధనలు

- నగదు లావాదేవీల నిర్వహణ నుంచి అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఔట్
- రెగ్యులర్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించేందుకు అధికార యంత్రాంగం చర్యలు



సాక్షి,మేడ్చల్ జిల్లా: పురపాలికల్లో ఆస్తి పన్ను వసూళ్లలో ప్రభుత్వం మార్పులు చేసింది. నగదు లావాదేవీల నిర్వహణ నుంచి అవుట్ సోర్సింగ్ సిబ్బందిని తప్పించి పౌర సేవా కేంద్రంలో నేరుగా ఆస్తి పన్ను స్వీకరించి కంప్యూటరైజ్డ్ రసీదు ఇచ్చే విధానానికి స్వస్తి పలకాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు పురపాలిక (పట్టణాలు)ల్లో ఆస్తి పన్ను వసూళ్లలో అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వం గుర్తించింది. దీన్ని అరికట్టేందుకు తాజాగా నూతన నిబంధనలను రూపొందించి అన్ని పురపాలికల్లో అమలు చేయాలని మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

జమ చేయడం లేదని..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని పలు పురపాలికల్లో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారు. తర్వాత సంఘం కార్యాలయంలోని సిటిజెన్ సర్వీస్ సెంటర్‌లో ఆస్తి పన్ను చెల్లించిన వారికి కంప్యూటరైజ్డ్ రసీదు అందజేస్తున్నారు. అయితే.. కొన్ని మున్సిపాలిటీల్లో అవుట్ సోర్సింగ్ సిబ్బంది వసూలైన ఆస్తి పన్ను డబ్బులను సకాలంలో క్యాష్ కౌంటర్‌లో జమ చేయడం లేదన్న ఫిర్యాదులు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. దీంతో సిటిజెన్ సర్వీస్ సెంటర్‌లో పన్నులు స్వీకరించవద్దని మున్సిపల్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అక్కడ ప్రత్యేకంగా రెగ్యులర్ ఉద్యోగిని నియమించి చేతి యంత్రంతో పన్ను వసూళ్లు స్వీకరించేలా చర్యలు తీసుకుంటున్నారు.

రెగ్యులర్ ఉద్యోగులకే బాధ్యతలు..

పురపాలికల్లో ఏటా ఆస్తి పన్ను వసూళ్లను సిబ్బంది చేతి యంత్రాలు (హ్యాండ్ హెల్డ్ మెషీన్) లో పీటీఐఎన్ (ప్రాపర్టీ ట్యాక్స్ ఐడెంటిఫికేషన్ నెంబర్) నమోదు చేసి ఎంత పన్ను ఉందో చెప్పి డబ్బులు వసూలు చేసి రసీదు అందజేస్తారు. సేకరించిన డబ్బులను పురపాలికల్లోని క్యాష్ కౌంటర్‌లో జమ చేస్తారు. పన్ను వసూళ్లకు చాలా చోట్ల అవుట్ సోర్సింగ్ సిబ్బంది పని చేస్తున్నారు. వాస్తవానికి చేతి యంత్రాలు రెగ్యులర్ ఉద్యోగుల పేరిటే ఉన్నా.. ఉద్యోగుల కొరత కారణంగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఆస్తి పన్ను వసూళ్లు చేపడుతున్నారు. అయితే వారు ఏదైనా అవకతవకలకు పాల్పడితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం లేదు. దీంతో వారిని ఈ విభాగం నుంచి తప్పించి రెగ్యులర్ ఉద్యోగులే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పురపాలక శాఖ ఉన్నతాధికారులు సూచిస్తున్నారు. అయితే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని 13 పురపాలికల్లో రెగ్యులర్ ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉంది. అవుట్ సోర్సింగ్ సిబ్బందిని మినహాయిస్తే.. పన్ను వసూళ్లపై ప్రభావం పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అమలుకు సన్నద్ధం..

పురపాలికల్లో ఆస్తి పన్ను వసూళ్లలో రాష్ట్ర మున్సిపల్ శాఖ సూచించిన నిబంధనలు అమలు చేసేందుకు సంబంధిత అధికారులు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను వసూళ్లలో అవకతవకలు జరిగిన కారణంగా పురపాలక శాఖ ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొంటున్న పురపాలక అధికార యంత్రాంగం ఈ మేరకు అవుట్ సోర్సింగ్ సిబ్బందితో నగదు లావాదేవీల నిర్వహణ విధులకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకుంటోంది.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న లాలాషా బస్తీవాసులు

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ లాలాషా బస్తీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం కాలనీవాసులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. బస్తీలో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టాలని, వీధి లైట్లు వేయించాలని, సిమెంట్ స్తంభాలను ఏర్పాటుచేయాలని, బోర్‌వెల్ మరమ్మత్తులు చేయించాలని బస్తీవాసులు వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అతిక్ పాషా, జావేద్, అఫ్జల్, బస్తీవాసులు సికిందర్, గౌసుద్దీన్, రషీద్, యాస్మిన్, ఇమ్రాన్, సాదిక్, ఆజాం, ఖాజా పాషా పాల్గొన్నారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ఘట్‌కేసర్: వెంకటాపూర్ శ్రీ అలివేలు మంగ సహిత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. చివరిరోజు ఆలయ ఆవరణలో చైర్మన్ వేణుగోపాల్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ వ్రతంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు నవీన్ కుమార్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ బాల్‌రాజ్‌గౌడ్, ఆలయ పూజారి వినయ్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

అధ్యాపకుడు రాజేందర్‌గౌడ్‌కు డాక్టరేట్



ఘట్‌కేసర్: మండలంలోని చౌదరిగూడ నల్లా నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ అధ్యాపకుడు బి రాజేందర్‌గౌడ్‌కు డాక్టరేట్ లభించింది. నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎంబీఏ విభాగం కోఆర్డినేటర్ జే సురేశ్‌రెడ్డి పర్యవేక్షణలో 'బ్రాండ్ ఇమేజ్ డైరెక్షన్ ఇండియన్ పర్‌స్పెక్టివ్ విత్ రెఫరెన్స్ టూ హైదరాబాద్- ఎ స్టడీ ఆన్ సెలెక్ట్ ఎఫ్ఎంసీజీ బ్రాండ్స్' అంశంపై పరిశోధనకు గాను ఆయనకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ డాక్టరేట్ బహుకరించింది. ఈ సందర్భంగా ఆ కళాశాల కార్యదర్శి సీవీ కృష్ణారెడ్డి, ఎంబీఏ విభాగం డీన్ రవీంద్ర రెడ్డి, అధ్యాపక బృందం రాజేందర్‌గౌడ్‌ను అభినందించింది.

డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలి



జలమండలి మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో అవసర మైన చోట నూతనంగా డ్రైనేజీ పైప్‌లైన్, వాటర్ లైన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఈస్ట్ అన్నపూర్ణ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సలహా దారులు శ్రీకాంత్‌రెడ్డి జలమండలి మేనేజర్ వేణుగోపాల్‌కి వినతి పత్రం అంద జేశారు. 200 కుటుంబాలు నివాసం ఉండే కాలనీలో డ్రైనేజీ, వాటర్‌లైన్ కొన్ని చోట్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు. త్వరితగతినా పనులు చేపట్టాలని మేనేజర్‌ను శ్రీకాంత్‌రెడ్డి కోరారు.

బెల్లి లలిత చిరస్మరణీయురాలు



బెల్లి లలితకు నివాళులర్పిస్తున్న నాయకులు

మల్కాజిగిరి: తెలంగాణ గాన కోకిల, ఉద్యమకారిణి బెల్లి లలిత చిరస్మరణీయురాలని బీసీ కులాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. 24 వ వర్ధంతి సందర్భంగా భరత్‌నగర్ బీసీ భవన్‌లో ఆమె చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన బెల్లి లలిత బడుగు, బలహీనవర్గాల తరుపున పోరాటం చేయడానికి తన గానంతో చైతన్యపరిచిందన్నారు.తెలంగాణ కళాసమితి కన్వీనర్‌గా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవస్యకత గురించి ప్రచారం నిర్వహించారన్నారు.పాలకులు కుట్ర పన్ని ఆమెను హత్య చేయించి అంతం చేసినా ఇప్పటికీ ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఆమె నిలిచిఉన్నారన్నారు.ఈకార్యక్రమంలోనాయకులుఐలన్న, సుందర్‌యాదవ్,కృష్ణమూర్తి,రమేష్,కరణంగోపి, రామ్మోహన్,నాగరాజు పాల్గొన్నారు.

ఉచిత యోగా శిక్షణ

మల్కాజిగిరి: భారతీయ యోగ సంస్థాన్ ఆధ్వర్యంలో మధుమేహ రోగులకు ఐదు రోజులు ఉచిత యోగ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని నిర్వాహకుడు హరినాథరెడ్డి తెలిపారు. మౌలాలిలోని జోనల్ రైల్వే ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఈ నెల 28 నుంచి జూన్ 1 వరకు ప్రతి రోజూ ఉదయం 5.30 గంటల నుండి 7 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 9246558399 నెంబరుకు ఫోన్ చేయాలన్నారు.

దేవాలయ పనుల పరిశీలన



మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బీజేఆర్‌నగర్‌లోని ప్రముఖ దేవాలయం నల్లపోచమ్మ దేవాలయం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అందజేసిన లక్ష విరాళంతో ఫ్లోరింగ్ పనులు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకుడు చిన్నా యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో దేవాలయం కమిటీ నాయకులు టిఎస్‌రాజు, సాయికుమార్, వెంకటేష్, వేణుగోపాల తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు



అల్వాల్: కానాజిగూడలోని శ్రీమరకత లక్ష్మీ గణపతి దేవస్థానంలో ఆదివారం సంకటహర చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో హుండీ చోరీ



ఆలయం వద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు

మల్లాపూర్: నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ ప్రధాన రహదారి లో ఉన్న పోచమ్మ తల్లి దేవాలయంలోని హుండీని దుండగులు పగుల కొట్టి నగదును చోరీ చేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న పోచమ్మ దేవాలయం గేటు తాళాలను పక్కనే ఉన్నా కిరణాషాపులో ఉంచుతారు. కిరణాషాపు వాళ్లు ఊరికి వెళ్లడాన్ని ఆసరాగా చేసుకొని దుండగులు చోరీ చేసినట్లు తెలుస్తుంది. ఆదివారం దేవాలయానికి వచ్చిన భక్తులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుండీలో దాదాపు రూ.10 వేల నగదు చోరీకి గురైనట్లు తెలుస్తుంది, నాచారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా బోడుప్పల్‌లోని పలు కాలనీల్లో సోమవారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు హేమానగర్ ఫీడర్ పరిధిలో వాసవినగర్, మల్లయ్యనగర్, రెడ్డీస్ కాలనీ, సప్తగిరి హిల్స్ కాలనీ, తిరుమల మెడోస్, హేమానగర్, గాయత్రి హిల్స్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. అలాగే మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు నార్త్ బాలాజీ హిల్స్, రాజశేఖర్ కాలనీ, సూర్య హిల్స్, నవోదయ కాలనీ, హేమానగర్, న్యూ హేమానగర్, న్యూ రాంనగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు.

కుషాయిగూడ: చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సోమవారం ఏఎస్‌రావునగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని బీఎస్ఎన్ఎల్ 11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ అర్చన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహేష్ నగర్ పార్టు, ఈసీఐఎల్ ఎక్స్ రోడ్డు మెయిన్ రోడ్డు, కమలనగర్ పార్టు, అయ్యప్పస్వామి టెంపులో లేన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 గంటల వరకు..

మల్లాపూర్: సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఓల్డ్‌మల్లాపూర్, బీరప్పగడ్డ, గాంధీ విగ్రహం ఏరియా, సెవెన్ టెంపుల్స్,నోమా ప్రదాన రహదారిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ కిష్టయ్య తెలిపారు.

నాచారంలో..

ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నాచారం పారిశ్రామికవాడలోని రోడ్ నెంబర్ 1,9,10,16లో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ నాగరాజు తెలిపారు. దుర్గానగర్, జీవీకే ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నాచారం ఐడీఏ రోడ్‌నెంబర్ 18, వీవీ ఇండ్రస్టీస్,సీఎఫ్‌సీ లైన్, క్లాసిక్ టైల్స్,ఐడీఏ రోడ్‌నెంబర్ 14లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్ 11 కేవీ సంతోషిమానగర్ ఫీడర్ పరిధిలో సోమవారం మరమ్మతుల కారణంగా ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12.30 వరకు చంద్రగిరి కాలనీ, గంగపుత్ర సంఘం కమ్యూనిటీహాల్ పరిసరాలు, వినాయకనగర్ బ్లాక్ 2.3, సంతోషిమానగర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

- 11 కేవీ ఆర్‌కెనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12.30 నుండి 2 గంటల వరకు ఆర్‌కెనగర్, చాణుక్యపురి కాలనీలు,
- 11 కేవీ కృపానంద్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు ఆనంద్‌బాగ్ వెస్ట్, ఏడీఆర్ ఆస్పత్రి ఏరియా, కృపానంద్ అపార్ట్‌మెంట్స్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

వినాయకనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో...

- మధ్యాహ్నం 12.30 వరకు దీన్‌దయాళ్‌నగర్, వినాయకనగర్ బ్లాక్4,ఓల్డ్ సఫిల్‌గూడ, వివి గార్డెన్స్, సుధానగర్ ప్రాంతాల్లో,
- 11 కేవీ షఫీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు గ్రామిక్‌నగర్, నెహ్రూనగర్, గణేష్‌నగర్, భరత్‌నగర్, షఫీనగర్, మెఘల్‌కాలనీ, లక్ష్మీనగర్, సుధానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సుమన్ క్రిష్ణా తెలిపారు.

అల్వాల్: విద్యుత్ మరమ్మత్తుల కారణంగా భూదేవినగర్, మచ్చబొల్లారం సబ్‌స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. భూదేవినగర్ సబ్‌స్టేషన్ 11కేవీ యాదమ్మనగర్ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12:30 వరకు గ్రీన్‌ఫీల్డ్ కాలనీ, ముత్యంరెడ్డినగర్, శివనగర్, టెలికాం కాలనీ, సన్‌రైజ్ ఎన్‌క్లేవ్, హేమనగర్, పద్మావతి కాలనీ, కానాజీగూడ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని, అదేవిధంగా మచ్చబొల్లారం సబ్‌స్టేషన్ 11కేవీ రాధాసత్సంగ్ ఫీడర్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రుక్మిణి ఎన్‌క్లేవ్, పెద్ది పర్మారెడ్డి కాలనీ, సంజీవ్‌రెడ్డి ఫంక్షన్‌హాల్, గణేష్‌ఎన్‌క్లేవ్, రాయల్ ఎన్‌క్లేవ్, రామ్‌దేవ్ బాబా టెంపుల్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

గౌతంనగర్‌లో..

గౌతంనగర్: 11కేవీ ఓల్డ్ మిర్జాల్‌గూడ ఫీడర్ పరిధిలో సోమవారం ఉదయం 11 గంటల నుండి 12:30 వరకు ఓల్డ్ మిర్జాల్‌గూడ, టోటల్ గ్యాస్, చిన్మయి మార్గ్, మిర్జాలగూడ రోడ్, లింగారెడ్డి బిట్, బ్యాంక్ కాలనీ, సంతోష్‌రెడ్డినగర్, ఆకాష్ ఎన్‌క్లేవ్, 11కేవీ రాజనగర ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు రాజనగర్, సెయింట్ ఆన్స్ స్కూల్, పీవీఎన్ కాలనీ, రాజశ్రీనివాసనగర్, బండ్ల కంపెనీ వెనుక, పవన్ మోటర్స్ వెనుక, మిర్జాల్‌గూడ పార్ట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

మేడిపల్లి: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 11 నుంచి మధ్నాహ్నం 12.30 గంటల వరకు వెస్ట్ కమలానగర్,భరత్‌పురి కాలనీ, వినాయక నగర్, శ్రీనివాస నగర్ కాలనీ, ఓంవిహార్ కాలనీ, మారుతీ నగర్, ప్రశాంతానగర్, శ్రీసాయి నగర్, క్రాంతికాలనీ, వీజీకాలనీ, వివేకనంద కాలనీ, ఏరియాలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

- మధ్నాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటలవరకు సాయిహిల్స్, పీఅండ్‌టీ కాలనీ, శ్రీనివాస నగర్, వినాయక నగర్, సంపూర్ణ కాలనీ మెయిన్ రోడ్డు,సాయిరాం నగర్ కాలనీ, క్రాంతి కాలనీ,గ్రీన్‌లాండ్స్ కాలనీ, పంచవటి కాలనీ రోడ్డు నెంబర్1,2,3, విహారికా కాలనీ రోడ్డు నెంబర్1,2,3,4,5,కాకతీయనగర్ కాలనీ, ధరణి కాలనీ ఏరియాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ వి.ప్రదీప్ కుమార్ తెలిపారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి



కీసరలో అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞాన మాల కార్యక్రమంలో పాల్గొన్న నూకలగూడెం సత్తిరెడ్డి తదితరులు

కీసర: అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని సాయిరాం పౌల్ట్రీ ఫామ్స్ అధినేత నూకలగూడెం సత్తిరెడ్డి అన్నారు. కీసరలో అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం 121 వారం జ్ఞాన మాల సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం వల్లే మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కీసర మండల అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, భోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కీసర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడివిజయ్‌రెడ్డి, నూకలగూడెం చిన్నప్పరెడ్డి, ఆంజనేయులు, కర్ర గణేశ్, అంబేడ్కర్ సంఘం నేతలు వేణుగోపాల్, శ్యాంకుమార్, గంగి సుధాకర్, సంతోష్, శంకరయ్య, ఆంజనేయులు, కృష్ణ, బాలకృష్ణ, రమేశ్, 108 రవి, తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న రాహుల్‌యాదవ్, అరుణ్‌కుమార్

ఘట్‌కేసర్: ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసేలా చేసిన మహనీయుడు అంబేడ్కర్ ను నిత్యం స్మరించుకోవాలని మేడ్చల్ జిల్లా ఎస్ఎస్‌యూఐ అధ్యక్షుడు రాహుల్‌యాదవ్ అన్నారు. అంబేడ్కర్ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ బాధ్యుడు మీసాల అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు శివాజీనాయక్, దాసు, నర్సింగ్ రావు, అశోక్‌గౌడ్, శ్రీనివాస్, ప్రసాద్ నాయక్, అనిల్‌కుమార్, కల్యాణ్, శ్రీనివాసరావు, ఆనంద్ పాల్గొన్నారు.